www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 19 జనవరి 2024 | 5 | కాకినాడ

నేడు ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి సామాజికవర్గాల సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ నెల శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్‌సి, ఎస్‌టి, జెకెసి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ లోని స్పందన హాలులో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున అర్జీదారులు ఈ అవకాశాన్ని ఎస్‌సి, ఎస్‌టి సామాజికవర్గాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఉద్యోగులు వారి వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఉద్యోగాలేవి జగనన్నా..?

- ఏటా జాబ్ క్యాలెండర్ విడుదలకు సిఎం హామీ
- ఎన్నికల ముందు మెగా డిఎస్‌సి అంటూ ప్రకటన
- తప్పని నిరుద్యోగుల ఎదురుచూపులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ యువతపై ఫోకస్ పెట్టాయి. ప్రధానంగా నిరుద్యోగుల సమస్యలను తామంటే తామే పరిష్కరిస్తామంటూ హామీలు ఇస్తున్నాయి. తాజాగా తాము అధికారంలోకి వస్తే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇదే సందర్భంలో జగన్ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు ఏవి అంటూ నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గడచిన ఐదేళ్లుగా ఒక్క డిఎస్‌సి కూడా తీయలేదంటూ మండి పడుతున్నారు. నిరుద్యోగుల వ్యతిరేకతను మూటగట్టుకున్న వైసిపి ప్రభుత్వం, ఇటీవల మెగా డిఎస్‌సిని తీస్తామంటూ విద్యా శాఖామంత్రి బొత్స సత్య నారాయణ చేసిన ప్రకటన మరోసారి నిరుద్యోగులను మోసం చేసేదిగానే ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నిరుద్యోగులు(ఫైల్ ఫొటో)

జిల్లాలో నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరుగుతుంది. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ప్రభుత్వ నియామకాలు చేపట్టడం లేదు. దీంతో వాటిల్లో నమోదైన వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అదే సమయంలో కాకినాడ సెజ్ లో పెట్రో ఆధారిత పరిశ్రమలు వంటివి ఇంకా కార్యరూపం దాల్చే పరిస్థితి కనిపించడం లేదు. అటు ప్రయివేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు నామమాత్రంగానే దక్కుతున్నాయి. వికాస వంటి సంస్థ ద్వారా ఉద్యోగ నియామకాలు అడపాదడపా చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో అవకాశాలు ఉండడం లేదు. కొంతమంది విధిలేని పరిస్థితుల్లో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై వంటి సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. జిల్లాలో ఏటా 35 వేల మందికి పైగా నిరుద్యోగులు తయారవుతున్నారు. పదేళ్లలో నిరుద్యోగుల సంఖ్య దాదాపు 4 లక్షలకు చేరినట్లు అంచనా. వీరిలో అతి తక్కువ మంది ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. ప్రయివేట్ సంస్థల్లో చిన్న, చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కేవలం రూ.5 వేల జీతానికి గ్రామ వాలంటీర్లుగా ఉన్నత విద్యావంతులు కూడా పనిచేస్తున్నారు. పలు ప్రయివేటు సంస్థల్లో రూ.7 వేలు నుంచి రూ.9 వేలకు గ్రాడ్యుయేషన్ చదివిన వారు ఎక్కువ పని గంటలు పని చేస్తున్నారు. ఎటువంటి బెనిఫిట్స్ లేకపోయినా, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అందకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో జీవితాలను నెట్టుకొస్తున్నారు.

ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు..

అధికారంలోకి రాకముందు వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో నిరుద్యోగులంతా ఎంతో సంతోషించారు. అయితే నిరుద్యోగుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ సర్కార్ ఆ మాటను పక్కన పెట్టింది. 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి 2021లో ప్రభుత్వ ఉద్యోగాల విప్లవం పేరుతో ఎంతో గొప్పగా చెప్పుకుంటూ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా 1.24 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పిన ప్రభుత్వం అందులో 10 శాతం కూడా లేకుండా క్యాలెండర్ విడుదల చేసింది. దాంతో అనేక మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశ చెందారు. ప్రతి ఏడాదీ డిఎస్‌సిని విడుదల చేస్తామని ఇచ్చిన హామీని సైతం ఆయన పక్కన పెట్టేశారు. ఐదేళ్లలో ఇస్తానన్న 2.30 లక్షల ఉద్యోగాలు, ప్రతి ఏటా ఇస్తామన్న 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్‌సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసి స్టడీ సర్కిల్స్ మూసేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువకులు, కాకినాడ జిల్లాలో ఉన్న కోచింగ్ సెంటర్లలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కోచింగ్ నెలలు తరబడి హాస్టల్ అద్దె, మెస్ బిల్లు ఇతర ఖర్చులు నిమిత్తం వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ కోచింగ్ తీసుకుంటున్నా నోటిఫికేషన్ రాకపోవడంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి పోతున్నారు.

మరోసారి మోసం చేయడానికేనా..?

ప్రతీ ఏడాది డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని ఐదేళ్లలో అమలు చేయలేదు. అయితే సాధారణ ఎన్నికలు మరో రెండు నెలల్లో రానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ మెగా డిఎస్‌సిని విడుదల చేస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో ఒక్క డిఎస్‌సి కూడా తీయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు డిఎస్‌సి ప్రకటన చేయడంపై నిరుద్యోగులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రకటన కేవలం ఎన్నికల్లో మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికేననే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

నోటిఫికేషన్ల కోసం ఎదురుచూపు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారు. 5 సంవత్సరాలు గడిచిపోతున్నా క్యాలెండర్ లేదు. ఇచ్చిన ఒక జాబు క్యాలెండర్ కూడా జాబ్ లెస్ క్యాలెండరని నిరుద్యోగులు వ్యతిరేకించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2 లక్షల 80 వేల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయడం జరిగింది. 25 వేల మెగా డిఎస్‌సి పోస్టులను విడుదల చేయాలని దసల వారి పోరాటం చేస్తున్నాం.

-పాండవులు దుర్గాప్రసాద్, జిల్లా కో- కన్వీనర్, డివైఎఫ్‌ఐ కాకినాడ

నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మెగా డిఎస్‌సి, జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగ యువతను ఎంతో నమ్మించి ఐదేళ్ల కాలంలో నిండా ముంచారు. ఐదేళ్లు కావస్తున్నా నేటికీ డిఎస్‌సిని ప్రకటించలేదు. ఇప్పటికైనా మెగా డిఎస్‌సిని విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు.

-ప్రత్తిపాటి బుల్లి రాజు, డిఎస్‌సి నిరుద్యోగి, కరప

జగన్‌కు తగిన బుద్ధి చెబుతాం

డిఎస్‌సి కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నా ప్రజా ప్రతినిధులు తప్పుడు మాటలు చెప్పి ఇప్పటివరకు తీసుకొచ్చారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. ఈ సమయంలో మెగా డిఎస్‌సి ఇవ్వకుంటే మరో ఐదు ఏళ్ళు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మెగా డిఎస్‌సిని ప్రకటించకుంటే తెలంగాణ మాదిరిగా జగన్‌కు నిరుద్యోగులంతా తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం.

-రవికుమార్, నిరుద్యోగి, కాకినాడ

లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎంఎల్‌సి పద్మజ

ఇళ్ల లబ్ధిదారులకు రూ.1.93 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి - కాకినాడ

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్ మెంట్ పథకంలో జిల్లాలో 15,966 మంది లబ్ధిదారులకు రూ.1.93 కోట్ల లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. గురువారం సిఎం జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రీయంబర్స్‌మెంట్ పథకం ద్వారా రాష్ట్రంలో అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు తొలి దఫాగా రూ.46.90 కోట్లు వడ్డీ రాయితీని బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎంఎల్‌సి కర్రి పద్మజ జిల్లాకు చెందిన లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులకు స్వయంసహాయ సంఘాల ద్వారా పావలా వడ్డీకే మంజూరు చేసిన రూ.35 వేల రుణంపై తొలి విడతగా అందిస్తున్న వడ్డీ రాయితీని కార్యక్రమంలో సిఎం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. జిల్లాలో ఈ పథకం ద్వారా అర్హులైన 15,966 మంది లబ్ధిదారులకు రూ.1.93 కోట్ల వడ్డీ రాయితీ చెక్కును జిల్లా కలెక్టర్, ఎంఎల్‌సి పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ ఎస్ఇ వై.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, హౌసింగ్ ఇంజనీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

కమిషనర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న కార్మికులు

స్థానిక మున్సిపల్ కార్యాలయం ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్రకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల పెంపుదల విషయమై రాష్ట్ర ప్రభుత్వం 9 మందితో కమిటీ వేసిందని, దీనికి సంబంధించిన కార్మికుల వివరాల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని, వేతనాల పెంపుదలకు సంబంధించిన ప్రతిపాదనలు చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో 11 వేల మంది ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది తక్కువ వేతనాలతో అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.నాగేశ్వరరావు, ఎ.శివరామకృష్ణ, ఐ.శ్రీనివాస అయ్యప్పస్వామి, వి.భాస్కర్, పి.శ్రీను, డి.నూకరాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

అనాథల కోసం సిద్ధం చేసిన దుస్తులు

అనాథల కోసం క్లాత్ డొనేషన్ డ్రైవ్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఆదిత్య లియో క్లబ్ ఆధ్వర్యంలో పాత వస్త్రాలను సేకరించి పలు అనాథ శరణాలయాలకు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదిత్య లియో క్లబ్ ఆధ్వర్యంలో చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. 25 బస్తాల బట్టలను కాకినాడ మరియు విశాఖ పట్నంలోని కృపా ఫౌండేషన్‌కు అందజేశారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్. ప్రొఫెసర్ వి.సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. విరాళాలను లియో క్లబ్ కోఆర్డినేటర్ అంకిత, మెకానికల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.నరేష్ సమన్వయం చేశారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్. డాక్టర్ బిహెచ్. వరప్రసాద్, సేకరించిన దుస్తులను కాకినాడలోని కృపా ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. కృపా ఫౌండేషన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్టర్ బెంజిమెన్ మాట్లాడుతూ తమ సంస్థకు సహకారం అందించినందుకు ఆదిత్య లియో క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరవధిక దీక్షకైనా సిద్ధమే

38వ రోజు నిరసనలో అంగన్‌వాడీలు హెచ్చరిక

ప్రజాశక్తి - యంత్రాంగం

తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్న అంగన్‌వాడీల నిరవధిక నిరహారదీక్షకైనా సిద్ధమని ప్రకటించారు. శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరింది. జిల్లాలోని వివిధ మండల, డివిజన్, జిల్లా కేంద్రంల్లో జరుగుతున్న నిరసన శిబిరాల్లో ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో నిరవధిక నిరహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. **కాకినాడ** స్థానిక ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న నిరసన శిబిరం వద్ద 24 గంటల దీక్షను ఎపి అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, సిఐటియు కాకినాడ నగర అధ్యక్షులు పలివెల వీరబాబు ప్రారంభించారు. ఈ దీక్షలో కాకినాడ అర్బన్, రూరల్ మండలాలకు చెందిన అంగన్‌వాడీలు, ఆయాలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలపై, కార్మికులపై నిత్యం పన్నులు వేస్తున్న ప్రభుత్వం తమకు వేతనాలు ఎందుకు పెంచట్లేదని ప్రశ్నించారు. వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదని అవసరమైతే నిరవధిక నిరహారదీక్షకైనా అంగన్‌వాడీలు సిద్ధమని హెచ్చరించారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడి తమ సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలన్నారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడటం ప్రభుత్వానికే నష్టమని అన్నారు. గతంలో ఎస్మా చట్టాన్ని ప్రయోగించిన ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టపోయాయో గుర్తుంచుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సిఐటియు సీనియర్ నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, యూనియన్ నాయకులు రమణమ్మ, నీరజ, వీర వేణి, రమ, సరోజ, మున్ని, చామంతి, లక్ష్మి, విజయ, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** స్థానిక నిరసన శిబిరంలో జగ్గంపేట, గండేపల్లి మండలాలకు చెందిన అంగన్‌వాడీలు దీక్షను చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుజాత, రత్నం, రాజేశ్వరి, రామ్ లీలా తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని మధ్యాహ్నం వరకు కొనసాగించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు ఐసిడిఎస్ పిఒ నిహారికకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా వారిని రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కరించకపోతే సమ్మె మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు సంఘీభావంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తులసి, అమల, విజయశాంత, వెంకటలక్ష్మి, నళిని, భవాని, బేబీ, తదితరులు పాల్గొన్నారు. **కాజులూరు** స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ అనేక కష్టనష్టాలు పడి అంగన్‌వాడీలు పనిచేస్తున్నప్పటికీ న్యాయపరమైన డిమాండ్లు పరిశీలించకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తణుకు రాజు, గొల్లపాలెం, కాజులూరు, కోలంక సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, హనుమావతి, అన్నవరం, పసుమర్తి సుజాత, పాలిక ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్లో జరుగుతున్న నిరసన శిబిరం నుంచి ర్యాలీ నిర్వహించిన అంగన్‌వాడీలు ఐసిడిఎస్ కార్యాలయంకు చేరుకుని ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానాలను లిఖితపూర్వకంగా అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు అమలావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాడి బేబీ, టి నాగమణి, ఎస్తేరురాణి, వరలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాన్ని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు సందర్శించారు. అంగన్‌వాడీలతో కలిసి దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకర్ల బుజ్జిబాబు, మద్దూరి వీరవెంకటసత్యనారాయణస్వామి, మాజీ ఎంపిపి జి.శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, ఎం.భవాని, అచ్చారత్నం, కల్పలత, నారాయణమ్మ పాల్గొన్నారు. **కోటనందూరు** తునిలో జరుగుతున్న అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని ఐసిడిఎస్ కార్యాలయం వరకూ అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు లిఖితపూర్వకంగా సమాధానాలను సిడిపిఒ శ్రీలతకు అందించారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేసినా అంగన్‌వాడీలు ఎంతో ధైర్యంగా పోరాటాన్ని సాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇ.చంద్రావతి, సిఐటియు నాయకులు నక్కల శ్రీనివాస్, కామేశ్వరి, ధనలక్ష్మి, సుబ్బలక్ష్మి, ఉమామహేశ్వరి, దుర్గ భవాని, షకీలా భాను, శ్రీ దివ్య, లలిత కుమారి, ఆర్డి కుమారి, మేరీ సమాధానం తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో 24 గంటల దీక్షను చేపట్టిన అంగన్‌వాడీలు

తునిలో అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి

పిఠాపురంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

కార్టూ'నిజం'



ఆడంబరానికే ఆడుదాం ఆంధ్రా...

ప్రజాశక్తి - కిర్లంపూడి

గడ్డి, పిచ్చి మొక్కల మధ్యనే క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహణలో ఏర్పాట్లపై విమర్శలు వెల్లువెత్తు తున్నా యి. ఎన్నో నిధులు వెచ్చించి నిర్వహిస్తున్న పోటీలలో నిర్వహణ లోపాలు బయట పడుతున్నాయి. కిర్లంపూడి మండలంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీల లో కనీస ఏర్పాట్లు కరువయ్యాయి. కిర్లంపూడి హైస్కూల్ మైదానంలో కనీసం గ్రౌండ్‌లో పిచ్‌ను శుభ్రం చేయకుండ, మైదానంలో తుప్పలను కొట్టకుండ క్రికెట్ మ్యాచ్‌లను తూ తూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. కనీసం మార్కింగ్ కూడా లేకుండా ఇష్టా రీతిలో మ్యాచులు నిర్వహిస్తున్నారని క్రీడాకారులు నిర్వాహకులను నిలదీస్తున్నారు. క్రీడాకారులకు ఇచ్చిన కిట్లలో నాణ్యత లేదని, కొందరు క్రీడాకారులకైతే కిట్లు కూడా ఇవ్వలేదని వారు వాపోతున్నారు. పోటీలను నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బందిని ప్రశ్నించగా పై అధికారులు చెప్పిన విధంగానే మ్యాచ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి అధికారులు పోటీల ప్రారంభోత్సవానికి మాత్రం నానా హడావుడి చేశారని ప్రారంభం తర్వాత పర్యవేక్షణ చేయడానికి ఏ అధికారి రాలేదని క్రీడాకారులు అంటున్నారు. ఇందుకేనా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విజేతలకు ట్రోఫీని అందిస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు

ప్రజాశక్తి - కరప

దేవు సూర్యనారాయణ మూర్తి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. నక్కా సూర్యనారాయణమూర్తి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ కరప(సిఎకె) అధ్యక్షుడు, మాజీ క్రికెట్ ప్లేయర్ దేవు మధువీరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ పోటీల్లో విన్నర్‌గా గురజానపల్లి, రన్నర్ జట్టుగా కరప నిలిచింది. ముగింపు కార్యక్రమంలో విజేతలకు ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి, జనసేన పార్టీ నాయకుడు ముత్తా శశిధర్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పంతం సందీప్, తోట సుధీర్, చిక్కాల దొరబాబు, రెడ్డిపల్లి వరరమేష్ తదితరులు పాల్గొన్నారు. చేతులు మీదుగా విజేతలకు ట్రోఫీని అందజేశారు.

వికసిత భారత్‌లో అర్హులకు పథకాలు

ప్రజాశక్తి - పిఠాపురం, శంఖవరం



లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న కేంద్ర మంత్రి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని అర్హులకు చేర్చడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అని కేంద్ర ఆయూష్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార తెలిపారు. గురువారం పిఠాపురం మండలం కందరాడ గ్రామంలోనూ, శంఖవరం మండలం కత్తిపూడి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి, ఎంపీ వంగాగీత, జెసి ఎస్ ఇలక్కియ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సంద్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర స్టేట్ కోఆర్డినేటర్ వి.సూర్యనారాయణ రాజు, జడ్‌పి సిఇఒ ఎ.రమణా రెడ్డి, జిల్లా పంచాతీ అధికారి కె.భారతి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కందరాడ సర్పంచ్ నాగ భారతి, పిఠాపురం ఎంపిడిఒ చిన్నారావు, తహశీల్దార్ పి.త్రినాథ్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, ఎడి సర్వే బి. లక్ష్మీనారాయణ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంటా బాలుదొర, శంఖవరం ఎంపిపి పర్వత గుర్రాజు, సర్పంచి కొల్లు సత్యనారాయణ, ఎంపిడిఒ జి. శివరామకృష్ణ, తహశీల్దార్ కె.సుబ్రమణ్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లాలో టిడిపి శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. **సామర్లకోట రూరల్** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యులు, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప కొనియాడారు. ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం స్థానిక మటన్ సెంటర్లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు. ఈ కారక్రమంలో ఆయన పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వై.రవిచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వేట్లపాలెంలో చంద్రమౌళి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కామరాజు, డాక్టర్ కిషోర్, గ్రామానికి చెందిన పార్టీ నాయకులు గోలి వెంకట్రావు, అదబాల చిట్టిబాబు, గుమ్మల్ల కృష్ణమూర్తి, రాజు, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఎన్‌టి రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు, అడబాల రత్నప్రసాద్, రాజా, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. **కిర్లంపూడి** టిడిపి మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు నివాసం వద్ద ఎన్‌టిఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుర్ల చిన్నబాబు, గుడాల రాంబాబు, ఆళ్ల నానాజీ, కాళ్ల వెంకటేష్, మద్దాల మణికంఠ స్వామి, తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక గుర్రాల సెంటర్లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, కొరిపూరి రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిరివాడ గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలిశెట్టి నాని, రాగాల ఉమామహేశ్వరరావు, భీమలింగం బాబులు, చాగంటి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లి** స్థానిక జాతీయ రహదారిపై వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి గ్రామ టిడిపి అధ్యక్షులు ఎలమాటి కాశి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పోతుల మోహనరావు పూలదండలేసి నివాళులర్పించారు. మురారి గ్రామంలో పార్టీ అధ్యక్షులు సుంకవల్లి రాజు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంపటి రాజు, ఇప్పర్ల బాబి, బొల్లంరెడ్డి రామకృష్ణ, కంటిపూడి రామయ్య, ఆళ్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండల కేంద్రమైన రౌతులపూడిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, ఎంపిపి గంటి మల్ల రాజ్యలక్ష్మి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పైల సాంబశివరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. **జగ్గంపేట రూరల్** స్థానిక పద్మనాభ నగర్, టిడిపి కార్యాలయం, మెయిన్ సెంటర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రాంగి రాంబాబు, బద్ది సురేష్, గుమ్మళ్ల అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** మండలంలోని చిత్రాడ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్. సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎ.సూరిబాబు, బి.శివ, బి.దొంగబాబు, బి.ప్రకాష్‌రావు డి. తాతారావు, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్తిపాడు టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి సింహాద్రి, మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాస్, టిడిపి నాయకులు కోటగిరి మహేంద్ర, గండి వెంకటేశ్వర రావు, జయేంద్ర బాబు, గొల్లపల్లి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ** మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి వద్ద, ఎన్‌టిఆర్ బసవతారకం బస్ షెల్టర్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శాంతినగర్‌లో సీకోటి అప్పలకొండ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, అన్సర్, నల్లూరి శ్రీనివాసు, సయిద్, మెంటారావు, పలివెల రవి, తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప

జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

నేరాలు ఘోరాలు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

భార్య, ప్రియుడే హంతకులు

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని విరవాడ గ్రామంలో ఈ నెల 10న జరిగిన హత్యకు అక్రమ సంబంధమే కారణమని, భార్య, ఆమె ప్రియుడు కలిసి భర్త ఎస్.చిన్న అప్పారావును హత్య చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మతుడు విరవాడ గ్రామంలో ఇటుక బట్టీలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తువుండేవాడని, 10వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో అప్పారావు హత్యకు గురైనట్లు మతుని సోదరి దాకే మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఎస్‌డిపిఒ పడాల మురళీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో నాలుగు బందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలించడం జరిగిందన్నారు. అయితే ఈకేసులో ముద్దాయిలైన నురుకుర్తి సురేష్, సిద్ధాంతపు చిన్నారి(మృతుని భార్య) ఇరువురుని గురువారం చెందుర్తి జంక్షన్ వద్ద గల దుర్గమ్మ గుడి వద్ద అరెస్టు చేశామన్నారు. తమ దర్యాప్తులో ముద్దాయిలు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం మృతుని భార్య సిద్ధాంతపు చిన్నారికి, ముద్దాయి నురుకుర్తి సురేష్‌కు 4 ఏళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో ఇటుకలబట్టీలో పనిచేసేటప్పుడు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి అక్రమ సంభందానికి దారితీసిందన్నారు. విషయం తెలిసిన అప్పారావు తన భార్య చిన్నారిని తీసుకుని ఇంటికి వచ్చేసి 3 ఏళ్లుగా విరవాడ గ్రామ శివారులో ఇటుకల బట్టీ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ముద్దాయి ఎన్.సురేష్ విరవాడ కూడా వస్తుండడంతో చూసి తన భార్యను మందలిస్తుండడంతో భర్త తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఉద్దేశంతో తనభర్తను చంపి ఇరువురూ ఎక్కడికైనా పారిపోవాలనే ఉద్దేశ్యంతో ఓ పథకం ప్రకారం చిన్నారి చెరుకు నరికే కత్తిని కొనుగోలు చేసింది. వీరిద్దరూ ముందుగానే నిర్ణయించుకున్న ప్రకారం ముద్దాయి సురేష్ 10వ తేదీ రాత్రి అప్పారావు ఇంటికి వచ్చాడు. అప్పటికే నిద్రిస్తున్న అప్పారావును ఇంటిలో దాచి పెట్టిన కత్తితో వారిద్దరూ విచక్షనారహితంగా నరికి హత్య చేశారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, రక్తపు మరకలు గల బట్టలు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశ:లో రూరల్ ఎస్ఐ గుణశేఖర్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు,పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కత్తులగూడెం ప్రాంతంలో నివాసముంటున్న జోగా త్రిమూర్తులు(70) ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్ళుతుండగా బైపాస్ రోడ్డు విరవాడ జంక్షన్ వద్ద కత్తిపూడి నుంచి కాకినాడ వెళుతున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో త్రిమూర్తులు తీవ్రంగా గాయపడగా, హైవే అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నేపథ్యంలోనే పరిస్థితి విషమించి ఆ వృద్ధుడు మృతి చెందాడు. పిఠాపురం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

దాడి సంఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు, గురజనాపల్లి రోడ్డు మార్గంలో ఈనెల 17వ తేదీన ఒక వ్యక్తి పై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు నడకుదురు గ్రామంలో గురజనాపల్లి గ్రామం వెళ్లే రోడ్డులో ఉన్న జగనన్న జలాధార వాటర్ ప్లాంట్ వెనుక వైపు ఉన్న సిమెంట్ బల్లలపై మర్రి గిరీష్ కుమార్, అతని స్నేహితులు కొల్లు రామ్ మోహన్, యండమూరు అశోక్ లు మద్యం తాగుతున్నారు. మద్యం సేవిస్తున్న సంఘటనను గమనించి పాత గొడవలు దృష్టిలో పెట్టుకుని వందే రాంబాబు వాళ్ళ దగ్గరకు వెళ్ళి, గిరీష్‌తో వాదనకు దిగాడు. వారి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవ జరగడంతో రాంబాబు కత్తితో దాడి చేయగా గిరీష్ కుడికాలు మోకాలు క్రింది భాగంలో బలమైన గాయమైంది. ఈ సంఘటనపై బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగార్జునరాజు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన ప్రకారం మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు తనకు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతను వద్ద నుంచి 22 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని మరలావ గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించి తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవలేశ్వరంలోని స్థానిక రామపాదాల రేవు వద్ద గుర్తు తెలియని 40 సంవత్సరాలు వయసు గల మృతదేహం గోదావరిలో తేలింది. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు.

యానాం వార్తలు

ఎస్ఐ ప్రభాకర్‌కు సత్కారం

ఉద్యోగన్నోతి పొందిన ప్రభాకర్‌ను అభినందిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గ పోలీస్ శాఖలో పని చేస్తున్న 180 మందికి ఇటీవల పాండి చ్చేరి ప్రభుత్వం ఉద్యోగున్నతి లభించింది. స్థానిక అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన జిల్లెల్ల ప్రభాకర్‌కు 2వ కోస్టల్ ఎస్ఐగా ఉద్యోగున్నతి సాధించారు. ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు స్థానిక పాత బస్టాండు, అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రభాకర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిఖిలే జయరాం, చెల్లి గోపి, రెయ్యా ప్రసన్నకుమార్, కోరాపు కామేశ్వరావు, కుసుమ సతీష్, కోరుకొండ ప్రసాద్, బచ్చుల దేవి, చింతకాయల గోపీ, పెట్టా హరి, దుగ్గదుర్తి మనోజ్, పంతగడ సూర్యనారాయణ, కోరాపు కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సంఘీభావం

ఆందోళన చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన డిఎంకె నాయకులు

ప్రజాశక్తి - యానాం

వేతన బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని యానాం ప్రభుత్వ ఆరోగ్యశాఖ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన గురువారం 16వ రోజుకు చేరింది. స్థానిక డిఎంకె పార్టీ నాయకుడు అరదాడి పోసియ్య, దరియాలతిప్ప యూత్ నాయకుడు లంకే జాన్‌లు సిబ్బందికి సంఘీభావం తెలిపారు. సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 40 మంది విధులు బహిష్కరించడంతో ఆసుపత్రిలో అపరిశుభ్రత నెలకొంది. ఈ విషయమై ఆరోగ్యశాఖ డైరెక్టరుతో మాట్లాడినట్లు డిప్యూటీ డైరెక్టర్ టి. రవిశంకర్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

గిరియంపేట గ్రామానికి చెందిన మల్లాడి గంగాద్రి తన బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఈనెల 14న దరియాలతిప్ప రోడ్డులో పట్టుకున్నట్లు ఎస్ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. దానిలో రూ.6,500 ల విలువ గల 28 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గురువారం దానిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కు అందజేశామన్నారు.

సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం సఖిరెడ్డి

డాక్టర్ విజయబాబును అభినందిస్తున్న సిబ్బంది, అభిమానులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కో-ఆర్డినేటర్ ఉమ్మడి వెంకట్రావు అన్నారు. స్థానిక విజయ నర్సింగ్ హోమ్‌లో విజయబాబు 70వ పుట్టినరోజును పురస్కరించుకుని దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఏలేశ్వరంలో 40 సంవత్సరాలకు పైగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడమే కాకుండా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగాను, స్పోర్ట్స్ వెల్ఫేర్ క్లబ్ అధ్యక్షునిగాను, మత బోధకుడిగాను అనేక సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువిఆర్ సీట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

సాంబమూర్తిని పరామర్శించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురం గ్రామానికి చెందిన అచర్తి సాంబమూర్తిని ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గురువారం పరామర్శిం చారు. ఇటీవల ప్రమాదానికి ఆయన గురయ్యారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎంఎల్ఎ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వైసిపి మండల అధ్యక్షులు జిగిరెడ్డి శ్రీను, డిసిసిబి డైరెక్టర్ పులి మధు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్, బస్టాండ్లు కిటకిట

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సంక్రాంతి వేడుకలకు ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రా మాలకు వచ్చిన జిల్లావాసులు, ఇతర ప్రాంతాల వారు బంధువుల ఇళ్లకు వచ్చిన వారు తిరిగి వారి వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు బయలుదేరడంతో రైలేస్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిట లాడుతున్నాయి. ఇసుక వేస్తే రాలనంతగా ప్రయాణికులతో నిండిపోయాయి. దేశంలో పలు ప్రాంతాల్లో స్థిరపడిన జిల్లా వాసులు పండుగలకు స్వస్థలాలకు భారీగా తరలి వచ్చా రు..నాలుగు రోజులపాటు తమ గ్రామాల్లో బంధు, మిత్రులతో గడిపిన క్షణాలను తలుచు కుంటూ భారమైన హృదయాలతో ప్రయాణమయ్యారు. వందలాది కిలోమీటర్లు తిరిగి గమ్యస్థానాలు చేరుకునేందుకు గురువారం విచ్చేసిన ప్రయాణికులతో సామర్లకోట రైల్వే స్టేషన్ కిక్కిరిసిపోయింది. జనరల్ బోగీలో సైతం ప్రయాణికులు వేలాడుతూ కనిపించారు. మరోవైపు రిజర్వేషన్ల కోసం టికెట్ల కోసం స్టేషన్లో ప్రయాణికులు భారీ సంఖ్యలో బారులు తీరారు. ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్ సైతం ప్రయాణికులతో కిట కిట లాడింది.

సామర్లకోట రైల్వేస్టేసన్‌లో కిటకిటలాడుతున్న ప్రయాణికులు

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో అవసరార్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎం.ప్రసూన మాట్లాడుతూ మనం చేస్తున్న మంచి పనులు కనిపిస్తుంటే మనిషికి కలిగే ఆనందం ఎనలేనిదన్నారు. ఆర్తులను శక్తి మేరకు ఆదుకోవడమే జీవిత సారమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అనే సద్భావనతో మంచి పనులు చేయాలని అన్నారు. ఆ దిశగా తమ క్లబ్ సభ్యులైన చల్లా విజయలక్ష్మి, బి.రాణిల సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి రెడ్డి, శ్రీవాణి, శైలజ, చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సత్తిబాబు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

గ్రామాల పరిధిలో సమస్యల పరిష్కారం లక్ష్యంగా సర్పంచులు, ఎంపిటిసిలు సంయు క్తంగా కృషి చేయాలని సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు మండల పరిధిలో ఎంపిటి సిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఇచ్చే శిక్షణా తరగతులు గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్తిబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి తోపాటు నిత్యం ప్రజలకు త్రాగునీరు, సమస్యలపై పంచాయతీలు దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిడిఒ శ్రీలలిత మాట్లాడుతూ ఈ శిక్షణ శుక్రవారం కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టరింగ్ లేకుండా ప్రారంభోత్సవమా..?

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం పంచాయతీలోని బాబా నగర్‌లో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకుకు ప్లాస్టింగ్ చేయకుండానే ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందని విశ్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు అన్నారు. ఈనెల 20వ తేదీన వాటర్ ట్యాంకును ప్రారంభోత్సవం చేయడానికి శిలాఫలకం ఏర్పాటు చేయడమే కాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, అయితే ప్లాస్టింగ్ పనులు పూర్తి చేయకుండానే రంగులు వేశారని అన్నారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అన్ని పనులు పూర్తయిన తర్వాతే ప్రారంభోత్సవం చేస్తామని అధికారులు చెప్పారని, అయితే పనులు పూర్తి చేయకుండానే నేడు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయడం తగదన్నారు. వాటర్ ట్యాంక్‌కు వెళ్లే పైపులైన్ సైతం పగిలిపోయిందని, కావున పూర్తి స్థాయిలో పనులు చేపట్టిన తరువాతే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

సిద్ధం చేసిన వాటర్ ట్యాంక్

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని తామరాడ జడ్‌పి ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు, పూర్వ విద్యార్థులు సంక్రాంతి పురస్కరించుకుని స్వస్థలానికి వచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతోపాటు కలుసుకుని ఆటపాటలతో సందడి చేశారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆరిశ హనుమంతరావు, మోటేపల్లి శివరామ గణేష్, ఆరిశ సత్యానందం, పల్లెకల సుబ్బారావు, సరిసే సంతోష్, పేపకాయల గంగాధర్, నీటిపల్లి సతీష్, పల్లెకల సంధ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VARANASI VIJAYA LAKSHMI W/o. Varanasi Krishna Sai Kumar, D.No.65-17-28, Kanaka Maha Lakshmi Street, Dwaraka-nagar, Kakinada, Kakinada Dist, A.P. I have changed my name from VARANASI ANANTHA VIJAYA LAKSHMI (Old name) to VARANASI VIJAYA LAKSHMI (New name) hence forth I am being called VARANASI VIJAYA LAKSHMI W/o. Varanasi Krishna Sai Kumar, for all purposes.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.128/2020

Between:
Karri Naga Lakshmi...Petitioner
And:
Koppisetty Venkateswara Rao & 3 others ...Respondents

NOTICE

To,
R-1:Koppisetty Venkateswara Rao
S/o. Nageswara Rao,
Hindu, aged 34 years,
R/at Mummidivaram Village,
East Godavari District.

Please take notice that the above-named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **23-01-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-01-2024 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU,
CH. GEETHA,
Advocates
Narsipatnam,
Anakapalli District.

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 574/2023, O.S. 182/2023

బిట్వీన్:
బందం చిరంజీవి -పిటిషనర్/ప్రతివాది
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం. -రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 182/2023

బిట్వీన్:
బందం చిరంజీవి -వాది
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

డాక్యుమెంట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన హరిదాసు ఏసుబాబు కు గ్రామంలో రి.స. నెం. 24/4 లో 84 చ॥గ॥ స్థలం **డాక్యుమెంట్ నెం. 6651/2018** తీసుకొని కానూరు నుండి నిడదవోలు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
హరిదాసు ఏసుబాబు
S/o. హరిదాసు సత్యనారాయణ
కానూరు అగ్రహారం గ్రామం
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9393887593

PUBLIC NOTICE

I have shares of KIRLOSKAR OILS AND KIRLASKAR ENGINEERS INDIA LIMITED and DEEPAK FERTILIZERS AND PETROCHEMICAL LIMITED and few more shares. For the purpose of making D-mart account of the said shares, on 6-1-2024 my son left for Share consultant office along with Original Share Certificates. My son was carrying shares in a bag while on the way he lost the said bag containing shares on the main road Peddapuram. No matter how hard we searched, we could not find the bag. So if any one finds the bag of the respective shares. I can give suitable remuneration to the following address.

KAPAGANTI SUBRAHMANYAM
S/o. Anjaneyulu, Varjulavari Street
Peddapuram - 533437
Cell: 9290277777

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట, గైగోలుపాడు, వినాయక టెంపుల్, డోర్ నెం. 3-89 కాపురస్తులు **కాకర రాజు గారి భార్య కాకర సంతోషి** ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, డోర్ నెం. 1-62 గ్రామ కాపురస్తులు బడుగు సూర్యప్రకాష్ గారి కుమార్తెలు అనగా బొల్లం ప్రసాద్ గారి భార్య 1. బొల్లం రమాదేవి, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామం, ఎస్సీ కాలనీ, డోర్ నెం. 5-66/1 కాపురస్తులు కానేటి లచ్చబాబు గారి భార్య, 2. కానేటి సుశీల గార్ల ద్వారా పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన తిమ్మాపురం గ్రామపంచాయతీకి చెందిన తిమ్మాపురం గ్రామ తాలూకు సర్వే నెం. 326, పూర్వం డోర్ నెం. 1-211 ప్రస్తుత డోర్ నెం. 2-11, అసెస్మెంట్ నెం. 129 చెందిన రెండు ప్రతులురూ గల 129.93 చ॥గ॥లు లేక 108.63 చ॥మీ॥లు స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇల్లు క్రయం చేయదలచి నా క్లయింటు అగ్రిమెంటు చేసుకొనియున్నారు. ఎవరికైనా సదరు ఆస్తి క్రయంపై ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల తగు ఆధారములతో వారం రోజులలోపు లిఖిత పూర్వకంగా చేయవలసిందిగా కోరడమైనది.

గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు
అడ్వకేట్, డోర్ నెంబర్: 12-2-141,
శ్రీ కుంతీ మాధవస్వామి గుడి వీధి,
పిఠాపురం, సెల్: 8121678123